ప్రజాశక్తి

బుధవారం 25 సెప్టెంబర్ 2024 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

'గుండ్లకమ్మ' అభివృద్ధికి రూ. 8 కోట్లు

- త్వరలోనే కాలువల్లో పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ పనులు
- పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి
- మంత్రి గొట్టిపాటి రవి కుమార్



పొగాకు బేళ్లను పరిశీలిస్తున్న మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే విజయకుమార్

ప్రజాశక్తి మద్దిపాడు

వైసిపి పాలనలో గుండ్లకమ్మలో చుక్క నీరు కూడా నిల్వ లేకుండా చేశారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పులిచింతల, అన్నమయ్య, గుండ్లకమ్మ ప్రాజెక్టులే ఇందుకు ఉదాహరణ అని మంత్రి తెలిపారు. మండల పరిధిలోని వెల్లంపల్లి పొగాకు బోర్డును మంత్రి మంగళవారం సందర్శించారు. పొగాకు కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. పూర్తి స్థాయిలో పొగాకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్ల మరమ్మతుల పనులను స్థానిక రైతులు మంత్రి దష్టికి తీసుకొచ్చారు. దీంతో స్పందించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత సాగు నీటి ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రాజెక్టుల వారీగా నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. గుండ్లకమ్మ గేటు కొట్టుకుపోయినా నాటి వైసిపి పాలకులు చోద్యం చూస్తూ ఉండిపోయారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గుండ్లకమ్మ ప్రాజెక్టుకు రూ. 8 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఆ నిధులతో ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రాజెక్టులో 1.75 టిఎంసిల నీటిని నిల్వ చేసినట్లు తెలిపారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు పరిధిలోని కాలువల్లో పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ పనులపై గొట్టిపాటి రవి కుమార్, సంబంధిత శ శాఖ మంత్రి రామానాయుడుతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రాజెక్టు పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి రామానాయుడు త్వరలోనే గుండ్లకమ్మ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పొగాకు బేళ్లను పరిశీలించారు. లోగ్రేడ్ పోగాకును కూడా వెనక్కి పంపకుండా మొత్తం కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశించారు. సాధ్యమైనంత వరకు పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సూచించారు. ఎమ్మెల్యే బిఎన్. విజచకుమార్ మాట్లాడుతూ సౌత్ లోనే వెల్లంపల్లి పొగాకు కేంద్రంలో పొగాకుకు ఎక్కువ ధర పలికిందని చెప్పారు. రైతులు ప్రత్యామ్నాయ పంటలను కూడా ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు సూపరిండెంట్ రామకష్ణ, టిడిపి మండల అధ్యక్షుడు జయంత్ బాబు, రైతు నాయకులు ఉమామహేశ్వరరావు, వివిధ కంపెనీలకు చెందిన పొగాకు బయ్యర్లు, నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

విధేయతకు పట్టం

- ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్‌గా దామచర్ల సత్యనారాయణ
- టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నూకసాని బాలాజీ



దామచర్ల సత్య



నూకసాని బాలాజీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

టిడిపికి విధేయులుగా ఉన్న ఇద్దరిని నామినేటెడ్ పదవులు వరించాయి. ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్‌గా దామచర్ల సత్యనారాయణ. ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా డాక్టర్ నూకసాని బాలాజీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రకాశం జిల్లాకు చెందిన ఇద్దరికి నామినేటెడ్ పదవులు దక్కటంతో పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన నూకసాని బాలాజీని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, మేయర్ గంగాడ సుజాత, జిల్లా పరిశీలకులు వినుకొండ సుబ్రహ్మణ్యం ఘనంగా సత్కరించారు.

టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ యాదవ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. ఉన్నత విద్యా వంతులు. నెల్లూరు జిల్లా కావలిలోని జవహర్ విద్యా భారతి కళాశాలలో చదువుకునే రోజుల్లో వామపక్ష విద్యార్థి ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 1983 నుంచి టిడిపిలో రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టారు. కావలిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పీజీ సెంటర్లో అర్థశాస్త్ర విభాగంలో పనిచేశారు. హైదరాబాద్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్‌లో రీసెర్చ్ అసోసియేట్‌గా పని చేశారు. శింగరాయకొండలోని గౌతమ బుద్ధ జూనియర్ కళాశాల వ్యవస్థాపకులు. 2014లో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్‌గా పనిచేశారు. 2016-2019 వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సభ్యుడిగా కొనసాగారు. 2019లో యాదవ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులయ్యారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గా (2017-2020) పనిచేశారు. 2020 నుంచి టిడిపి జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. 2024 ఎన్నికలలో హైదరాబాద్ తెలుగుదేశం పార్టీ సెంట్రల్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (సిసిసి) సభ్యులుగా విధులు నిర్వహించారు.

ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్‌గా నియమితులైన దామచర్ల సత్య నారాయణ(సత్య) మాజీ మంత్రి కీర్తిశేషులు దామచర్ల ఆంజనేయులు రాజకీయ వారసుడిగా టిడిపిలో అరంగేట్రం చేశారు. 1983 మార్చి 5న దామచర్ల పూర్ణచంద్రరావు, విజయలక్ష్మి దంపతులకు సత్య జన్మించారు. దామచర్ల సత్య 1-4వ తరగతి వరకు గుంటూరు విజ్ఞాన భారతి స్కూలులో, 5-10 తరగతి వరకు గుడివాడ విశ్వభారతి హైస్కూలులో విద్యనభ్యసించారు. విజయవాడలోని గూడవల్లి గౌతమి ఎడ్యుకేషనల్ 2లో

వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా



వైద్యశాలలో పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి- కనిగిరి

వైద్యరంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చెప్పారు. దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వానికి తోడుగా నిలవడం హర్షణీయమన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి కనిగిరి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. ఎమ్మెల్యే తన సొంత నిధులతో ఆసుపత్రిలో చిన్న పిల్లల వార్డును అభివద్ధి చేస్తున్న తీరును ఆమె పరిశీలించారు. నవజాత శిశువులకు అవసరమైన అత్యవసర వైద్య సేవలు అందించేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేస్తున్న యంత్రాలను ఆమె తిలకించారు. ఇందుకోసం ఇప్పటివరకు రూ.11 లక్షలు ఖర్చు చేసినట్లు ఎమ్మెల్యే కలెక్టర్‌కు వివరించారు. తల్లీ బిడ్డల ఆరోగ్య సురక్ష విధానాన్ని అమలులోకి తెచ్చి అప్పుడే ప్రసవించిన తల్లి, నవజాత శిశువుల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ విధానంలో రాష్ట్రంలోనే ఉత్తమ సామాజిక ఆరోగ్య కేంద్రంగా కనిగిరి పిహెచ్‌సిని నిలిపేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. తన బిడ్డకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా సహజ సిద్ధమైన పౌచ్ (సంచి)లో దాచి ప్రాణాలు కాపాడే జీవి అని, ఈ విధానాన్ని అమలు చేయడం ద్వారా నెలలు నిండకుండా పుట్టిన శిశువులకు, బరువు తక్కువగా పుట్టిన శిశువులకు ఎలాంటి ప్రాణాపాయం కలగకుండా చూడాలన్న ఆలోచనతోనే 'కంగారు ' మోడల్ ను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఆసుపత్రిలోని వివిధ వార్డులను కలెక్టర్ పరిశీలించారు. రోగులతో మాట్లాడి వైద్యులు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివద్ధి కోసం తనవంతుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి రూ.2 లక్షల చెక్కును కలెక్టర్‌కు అనంతరం పేరంగుడిపల్లి సమీపంలో రైల్వే బ్రిడ్జి నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. స్థానికుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్‌డిఒ జాన్ ఇర్విన్, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరించండి

సిపిడిసిఎల్ ఇఇకి యుఇఇయు వినతి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పెండింగ్‌లోని పెయిడ్ హాలీడేస్, టిఎ బిల్లులు, ఇంక్రిమెంట్లు విడుదల చేయాలని ఎపిసిపిడిసిఎల్ ఇఇ(టెక్నికల్) హైమావతిని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రకాశం రీజియన్ కమిటీ నేతలు కోరారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రకాశం రీజియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఐ.శ్రీను రెడ్డి, దండే రవికుమార్ ఎన్నికయ్యారు. యూనియన్ రీజియన్ గౌరవాధ్యక్షుడిగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జివి.కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సిహెచ్ లక్ష్మీ నారాయణ,ఉపాధ్యక్షులు గా ఎల్.శ్రీనివాస్, సిహెచ్. నాగేశ్వరరావు, టి.నాగాంజనేయులు, పి.పూర్ణ, సహాయ కార్యదర్శులుగా యు.సుధాకర్, ఎస్‌కె.ఖాసింవలి, కె.పాపారావు, ఎంసిహెచ్.వీరాంజనేయులు, అడ్వైజర్స్‌గా జివి. రాగయ్య, ఎం.నరసింహారావు ఎన్నికయ్యారు. అనంతరం ఎపిసిపిడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ కార్యాలయంలో ఇఇ(టెక్నికల్) హైమావతిని యూనియన్ కొత్త కార్యవర్గ నేతలు కలిసి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. పెండింగ్‌లోని పెయిడ్ హాలీడేస్, టిఎ బిల్లులు ,ఇంక్రిమెంట్లు విడుదలచేయాలన్నారు.

విధేయతకు పట్టం

(మొదటిపేజీ తరువాయి)

ఇనిస్టిట్యూట్‌లో ఇంటర్మీడియట్ విద్యను, వైజాగ్ గీతం కళాశాలల బిటెక్(సిఎస్ఇ) పూర్తి చేశారు. ఆస్ట్రేలియా క్వీన్స్‌ల్యాండ్‌లోని గ్రిఫిత్ యూనివర్సిటీలో ఎంబిఎ పట్టా పొందారు. అనంతరం వ్యాపార కార్యకలాపాలలో నిమగ్నమయ్యారు. అతి చిన్న వయస్సులో దామచర్ల సత్య టిడిపిలో ఆరంగేట్రం చేసి సమన్వయ కమిటీ సభ్యులుగా, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా పనిచేశారు. 2009 ఎన్నికలలో కొండపి ఎస్‌సి రిజర్వ్ నియోజకవర్గంగా మారటంతో టిడిపి అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి గెలుపు కోసం కృషి చేశారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభంజనంలో డిబివి.స్వామి ఓడిపోయారు. 2014 ఎన్నికలలో ఒంగోలు, కొండపి నియోజకవర్గాలలో అభ్యర్థుల గెలుపు కోసం దామచర్ల సత్య కృషి చేశారు. 2019 ఎన్నికలలో కొండపిలో డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి గెలుపు కోసం కృషి చేశారు. 2024 ఎన్నికలలో టిడిపి ఉత్తరాంధ్ర జోన్ కన్వీనర్‌గా, కొండపి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం శాయశక్తులా కృషి చేశారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. 582/2021

పాతకోట దుర్గా నర్సిరెడ్డి ..వాది

వర్సస్

చీతిరాల వీరాంజనేయులు చనిపోతే వారసులు
చీతిరాల విజయలక్ష్మి అలియాస్ జయమ్మ వగైరాలు ..ప్రతివాదులు

To

ప్రతివాదుల చిరునామా

D2)చీతిరాల పవన్ కుమార్
తండ్రి లేట్ చీతిరాల వీరాంజనేయులు,
మానం వారి వీధి, లాయర్ భాస్కర్ రావు
ఇంటి పక్కన,
గిద్దలూరు గ్రామం, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

D4)చీతిరాల అపరంజిత
తండ్రి లేట్ చీతిరాల వీరాంజనేయులు,
మానం వారి వీధి, లాయర్ భాస్కర్ రావు
ఇంటి పక్కన,గిద్దలూరు గ్రామం,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావాదాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 16-10-2024 వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయం గా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీపరోక్షమందు దావాను విమర్శించి తీర్మా నించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 24-09-2024 ఇట్లు

శ్రీ పి. యస్. శేషశయనారెడ్డి,
శ్రీ యం. రంగారెడ్డి,
వాది పరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. 581/2021

పాతకోట దుర్గా నర్సిరెడ్డి ..వాది

వర్సస్

చీతిరాల వీరాంజనేయులు చనిపోతే వారసులు
చీతిరాల విజయలక్ష్మి అలియాస్ జయమ్మ వగైరాలు
.. ప్రతివాదులు

To

ప్రతివాదుల చిరునామా

D2)చీతిరాల పవన్ కుమార్
తండ్రి లేట్ చీతిరాల వీరాంజనేయులు,
మానం వారి వీధి, లాయర్ భాస్కర్ రావు
ఇంటి పక్కన,
గిద్దలూరు గ్రామం, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

D4)చీతిరాల అపరంజిత
తండ్రి లేట్ చీతిరాల వీరాంజనేయులు,
మానం వారి వీధి, లాయర్ భాస్కర్ రావు
ఇంటి పక్కన,
గిద్దలూరు గ్రామం, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 21-10-2024 వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయం గా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు లో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 24-09-2024 ఇట్లు

శ్రీ పి.యస్.శేషశయనా రెడ్డి,
శ్రీ యం. రంగారెడ్డి,
వాది పరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్

రూ.లక్ష విరాళం అందజేత

ఒంగోలు కలెక్టరేట్ : వరద బాధితులకు కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ లక్ష రూపాయల విరాళం ప్రకటించింది. స్థానిక టిడిపి కార్యాలయం కమ్మ గ్లోబల్‌ఫెడరేషన్ ప్రతినిధులు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావుకు మంగళవారం చెక్కు అందజేశారు.

మహారాజ శ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం : 156/2024

బిట్విన్
గుంటూరు శంకర్రావు .... వాది

మరియు

శ్యావల వెంకట నరసమ్మ .... ప్రతివాది 8 అదర్స్ టు :

డిఫెండెంట్ 7 సాక్షి రిపోర్టర్ బోయిన వెంకట్రావు తండ్రి సుబ్బారావు మార్టూరు గ్రామం, మార్టూరు మండల, బాపట్ల జిల్లా.

D8) బోయిన వెంకటరావు తండ్రి సుబ్బారావు పునూరు గ్రామం, యద్దనపూడి మండలం, బాపట్ల జిల్లా.

పై నెంబర్ దావాలో వాది పరువు నష్టం దావా దాఖలు చేయగా మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారాను రిజిస్టర్ పోస్టు ద్వారాను నోటీసులు పంపిన ను అవి జారీ కాబడి ఉండలేదు. కావున శ్రీయుత కోర్టు వారి అనుమతితో మీకు సమను పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది. ఇందును గురించి మీకేమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తేదీ : 04-11-2024 ఉ. గం 10:30 ని. లకు పై కోర్టు వారి ఎదుట హాజరై లిఖితపూర్వకంగా తెలుపుకొనునది. లేనియెడల పై విషయమును మీ పరోక్షముగా తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

// శ్రీ యుత కోర్టు వారి అనుమతితో //

అద్దంకి పాదర్తి రమేష్
24-09-2024 వాది తరపు అడ్వకేట్, అద్దంకి
సెల్ : 9948033765

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. 949/2021
in
O.S. 581/2021

పాతకోట దుర్గా నర్సిరెడ్డి ..పిటిషనర్/వాది

వర్సస్

చీతిరాల వీరాంజనేయులు చనిపోతే వారసులు
చీతిరాల విజయలక్ష్మి అలియాస్ జయమ్మ వగైరాలు
..రెస్పాండెంట్లు / ప్రతివాదులు

To

రెస్పాండెంట్లు / ప్రతివాదుల చిరునామా

R2)చీతిరాల పవన్ కుమార్
తండ్రి లేట్ చీతిరాల వీరాంజనేయులు,
మానం వారి వీధి, లాయర్ భాస్కర్ రావు
ఇంటి పక్కన, గిద్దలూరు గ్రామం,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

R4)చీతిరాల అపరంజిత
తండ్రి లేట్ చీతిరాల వీరాంజనేయులు,
మానం వారి వీధి, లాయర్ భాస్కర్ రావు
ఇంటి పక్కన,గిద్దలూరు గ్రామం,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ పిటిషన్‌లో పిటిషనర్/ వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు తాలూకు బాకీ రాగోరి దావా దాఖలు చేసి అందులో I.A.NO 949/2021లో మీకు చెందినటువంటి దావా షెడ్యూల్ ఆస్థిని జడ్జిమెంట్ కంటే ముందే అటాచ్‌మెంట్ (Attachment before Judgement) కోరుతూ పిటిషన్ దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం సదరు I.A.NO 949/2021 పిటిషన్ లో మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 21-10-2024వ తేదీ వాయిదా వున్నది.మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణ లుంటే తెలుపుకునేది. లేనిచో మీపరోక్షమందు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 24-09-2024 ఇట్లు

శ్రీ పి.యస్.శేషశయనా రెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
పిటిషనర్/వాది పరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. 249/2024

కొత్త హేమంతరావు ....వాది

వర్సస్

ముడియం రవికుమార్‌రెడ్డి ..ప్రతివాది

To

ప్రతివాది చిరునామా

ముడియం రవికుమార్ రెడ్డి
తండ్రి సుబ్బారెడ్డి వురఫ్ వెంకట సుబ్బారెడ్డి,
వయస్సు 54 సం.లు, హిందూ, ఉద్యోగం,
నరవ గ్రామము, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

ప్రస్తుతం : డో.నెం. 7-16-20/106/ఏ1,
ఫ్లాట్ నెం. 10, 4వ ఫ్లోర్, డి.ఆర్.ఆర్
అపార్ట్ మెంట్, ఎబీఎం పాలెం, 7వ వార్డు,
గిద్దలూరు గ్రామము,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో షెడ్యూలు భూమిని వాది అనుభవించుకొనుటలో నీవు కాని, నీ ఇలకా వారు కాని ఎలాంటి అటంక ఆక్షేపణలు చేయకుండా ఇంటరిమ్ ఇంజక్షన్ వగైరా పరిహారములు పొందగోరి వాది నీ పైన దావాను దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో నీకేమైనా ఆక్షేపణలు వున్న యెడల నీవు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేదీ : 03-10-2024న ఉదయం గం. 10:30 ని.లకు స్వయంగా గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై, నీఆక్షేపణలు తెలుపు కొనవలయును. లేనిచో నీపరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం : గిద్దలూరు
తేదీ : 24-09-2024 ఇట్లు

శ్రీ యస్.వి.నాగేంద్రబాబు,
పిటిషనర్ /వాదిపరం అడ్వకేట్,
గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. 951/2021
in
O.S. 582/2021

పాతకోట దుర్గా నర్సిరెడ్డి ..పిటిషనర్/వాది

వర్సస్

చీతిరాల వీరాంజనేయులు చనిపోతే వారసులు
చీతిరాల విజయలక్ష్మి అలియాస్ జయమ్మ వగైరాలు
.. రెస్పాండెంట్లు / ప్రతివాదులు

To

రెస్పాండెంట్లు / ప్రతివాదుల చిరునామా

R2)చీతిరాల పవన్ కుమార్
తండ్రి లేట్ చీతిరాల వీరాంజనేయులు,
మానం వారి వీధి, లాయర్ భాస్కర్ రావు
ఇంటి పక్కన,గిద్దలూరు గ్రామం,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

R4)చీతిరాల అపరంజిత
తండ్రి లేట్ చీతిరాల వీరాంజనేయులు,
మానం వారి వీధి, లాయర్ భాస్కర్ రావు
ఇంటి పక్కన,గిద్దలూరు గ్రామం,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ పిటిషన్‌లో పిటిషనర్ / వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు తాలూకు బాకీ రాగోరి దావా దాఖలు చేసి అందులో I.A.NO 951/2021 లో మీకు చెందినటువంటి దావా షెడ్యూల్ ఆస్తిని జడ్జిమెంట్ కంటే ముందే అటాచ్‌మెంట్ (Attachment before Judgement) కోరుతూ పిటిషన్ దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం సదరు I.A.NO 951/2021 పిటిషన్ లో మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 16-10-2024వ తేదీ వాయిదావున్నది.మీరు వాయిదా రోజు ఉదయం గం.10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 24-09-2024 ఇట్లు

శ్రీ పి.యస్.శేషశయనారెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
పిటిషనర్/వాది పరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No: 1150/2023
I. A. No: 1151/2023
I. A. No: 1152/2023
A.S. No: 13/2019

Between:

1)నూనె పద్మ మరియు వగైరాలు ...అప్పిలెంట్స్

Vs

2)శిరసాని కోటేశ్వరి వగైరాలు ...రెస్పాండెంట్స్

To

R2) శ్యామల అంజమ్మ W/o వెంకట కృష్ణారెడ్డి, R/o సోదిపాలెం గ్రామం, పిట్లలవానిపాలెం మండలం, బాపట్ల జిల్లా.

పై తెలిపిన అప్పీలులో మీరు రెండవ రెస్పాండెంట్ అయి ఉన్నావు. వారసుల పిటిషన్లలో కోర్టు వారు మీకు పలు పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయు చున్నందున శ్రీయుత కోర్టు వారు ఈ పత్రిక ప్రకటన ద్వారా మీకు తేది 25-10-2024కి వాయిదా వేసి యున్నారు. ఆ రోజు ఉదయం 10.30 ని.లకు మీరు గాని మీ తరఫున వకీల్ ద్వారా గాని కోర్టుకు హాజరపడి ఆక్షేపణలు తెలుపుకునేది. లేనియెడల మీ మీద పరోక్షముగా తీర్పు చెప్పెదిరని ఇందుమూల కముగా తెలియజేయడమైనది

వాయిదా తేది : 25-10-2024

// శ్రీ కోర్టు వారికి ఉత్తర్వులతో //

ఇట్లు
గూడాల అంజిరెడ్డి
అప్పిలెంట్స్ తరుపున న్యాయవాది.
అద్దంకి

వేలం ప్రకటన

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No: 1/2024
IN
O.S.No: 1029/2020

Between :

మల్లెమూడి మహేశ్వరరావు ..... D.H.R

మరియు

కంటి మహంతం నిత్యానంద వరప్రసాద్ ....J.D.R

పై నెంబరు ఈపి దాఖలా డి.హెచ్.ఆర్ డిక్రీ బాకీ రాబట్టుకొను నిమిత్తం జె.డి.ఆర్ తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వేలపు యిస్తి హారు షరతులకు లోబడి ది 14.10.2024 వ తేది ఉదయం 10. 30 గంటల లగాయితు పై కోర్టు నందు బహిరంగ వేలం జరపబడును. కావున సదరు వేలంపాటలో పాల్గొనదలచిన వారు పై కోర్టులో పై తెలిపిన సమయమునకు హాజరై వేలం షరతులు తెలుసుకొని వేలంలో పాల్గొనవలెను.

షెడ్యూలు

పల్నాడు జిల్లా ఇలాకా నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ - బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం తంగేడుమల్లి గ్రామ పొలిమేర - మిన్నెకల్లు గ్రామపంచాయతీ ఏరియా - తంగేడుమల్లి గ్రామం డి. నెంబరు 145/Eలో య. 0.75 సెంట్లు, మరియు డి. నెంబరు 152/Aలో య 0.25 సెంట్లు వెరసి రెండు డి. నెంబర్లలో ఏక ప్రదేశంగావున్న య. 1.00 భూమికి హద్దులు

తూర్పు : కాసా నారాయణ భూమి
దక్షిణం : వాగు
పడమర : కాసా శ్రీనివాసరావు భూమి
ఉత్తరం : గూడూరి ఆదినారాయణ భూమి

పై హద్దులలో గల య. 1.00 వ్యవసాయ భూమిలో జె.డి.ఆర్ కి జాయింటు సగభాగము హక్కు య.0.50 సెంట్లు తన సహభాగస్తుడు అప్పిశెట్టి రంగారావు గారితో కలిసి రిజిస్టర్ విక్రయ పత్రము నెంబరు 17752/2011 తేది: 26-9-2011 నరసరావుపేట S.R.O ద్వారా పొందబడిన ఆస్తి పై ఆస్తిని శ్రీ కోర్టు వారు జప్తు చేయునాటికి E.C దాఖలా అన్యాక్రాంతములు లేవు.

వేలం తేది :14-10-2024
ఫరదర్ హియరింగ్ : 21.10.2024

డి హెచ్ ఆర్ విలువ	: రూ.3,00,000.00/-
అమీనా విలువ	:రూ.4,00,000.00/-
మార్కెట్ విలువ	:రూ. 5,00,000.00/-

//శ్రీ కోర్టు వారి అనుమతితో //

అద్దంకి పంచాగ్నుల రమేష్
తేది 23-09-2024 డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్
అద్దంకి, బాపట్ల జిల్లా.
సెల్ 99487 88290

ప్రజాశక్తి 3
బుధవారం 25 సెప్టెంబర్ 2024

ఉపాధి ఏదీ..?

- పనులు లేక పస్తులుంటున్న పేదలు
- వంద రోజులుగా ప్రారంభం కాని ఉపాధి పనులు



ఉపాధి పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నియోజకవర్గంలో దళితులు అధికం. వారంతా నిరుపేదలు. వలసలపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు అధికంగా కురుస్తుండడం, కాలం కలిసి రాకపోవడంతో వలసలు వెళ్లలేక పోయారు. స్థానికంగా వ్యవసాయ పనులు దొరుకుతాయని ఆశ పడ్డా అవి కూడా అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఉపాధి పనుల ఊసే లేదు. దీంతో ఉపాధి కరువై పూటగడక.. అప్పులు పుట్టక అవస్థలు పడుతున్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చినా..

అధికార మార్పిడి జరగగానే ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు గ్రామాల్లోని ఆదాయ వనరులను తమ చెప్పు చేతుల్లో ఉంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రధానంగా ఉపాధి హామీ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ పథకంలో కీలక పాత్ర పోషించే వ్యక్తి గ్రామ స్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్ కావడంతో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కాగానే గ్రామ స్థాయిలో నాయకులు తమ వాళ్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించుకునేందుకు పట్టుబట్టారు. ఈ క్రమంలో గతంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల చేత స్వచ్ఛందంగా రాజీనామాలు చేయించారు. అయితే కొన్ని చోట్ల అధికార పార్టీలోనే ఫీల్డ్ అసిస్టెంట్ల విషయంలో వర్గపోరు సాగుతుంది. మూడు నెలలుగా ఉపాధి పనులు లేక కూలీలు ఇబ్బందులు పడుతున్నారు.

జాబ్ కార్డులు ఇలా...

యర్రగొండపాలెం మండలంలో 18,680, పుల్లలచెరువులో 19,352, త్రిపురాంతకంలో 16,950, పెద్దారవీడులో 12,866, పెద్దదోర్నాలలో 13,435 మంది జాబ్ కార్డులు ఉన్నారు.వారికి ఉపాధి హామీ పనులు కల్పించాల్సి ఉంది.వేసవి కాలంలో ఉపాధి పనులు ముమ్మరంగా జరుగుతాయి. ఈసారి సార్వత్రిక ఎన్నికల కారణంగా పనుల్లో జాప్యం జరిగింది. ఎన్నికల ఫలితాలు అనంతరం కొత్త ప్రభుత్వం ఏర్పాటు జరిగింది. తమ వారికి ఫీల్డ్ అసిస్టెంట్‌గా నియమించేందుకు నాయకులు పోటీ పడుతూ మూడు నెలలు గడిపారు. దీంతో ఉపాధి పనులు నిలిచిపోయాయి. పూట గడవక .. గత్యంతరం లేక చెరుకు కోత కూలీలుగా కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.

ఉపాధి పనులు కల్పించాలి

షేక్ మియా, ఉపాధి కూలీ



కూలీలకు ఉపాధి పనులు కల్పించి ఆదుకోవాలి. పనులు లేకపోతే పేద కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు ఉపాధి పనులు ప్రారంభించేలా అధికారులపై వత్తిడి తెచ్చి గ్రామాల్లో పనులు కల్పించాలి.

ఒంగోలు నగరాన్ని అభివృద్ధి చేయాలి

ఎమ్మెల్యే జనార్ధన్‌కు ఒంగోలు సిటిజన్ అసోషియేషన్ వినతి



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగర సమగ్రాభివృద్ధికి చర్యలు చేపట్టాలని ఒంగోలు సిటిజన్ అసోషియేషన్ అధ్యక్షుడు కొల్లా మధు స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఇటీవల ముఖ్యమంత్రి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమావేశంలో రాబోయే 10 సంవత్సరాలకు అభివృద్ధి ప్రణాళికలు సిద్దం చేయాలని అడిగారని, ఈనేపథ్యం ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాలు, ఒంగోలు నగర అభివృద్ధికి తమ అసోషియేషన్ తరుపున కొన్ని సూచనలు చేస్తున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. వాటిని కూడా పరిగణలోకి తీసుకోవాలని కోరారు. అందులో ప్రధానంగా ఒంగోలు నగరాన్ని కార్పొరేషన్ స్థాయి మాస్టర్ ప్లాన్‌కు అనుగునంగా అభివృద్ధి చేయాలని కోరారు. మంగమూరు డొంక సెంటర్ నుంచి మంగమూరు వరకూ నాలుగు వరుసల రోడ్డు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు మిగతా పనులు కూడా పూర్తి చేసి ఒంగోలు నగరంలోని మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. కొత్తపట్నం బీచ్‌లో హార్బర్, రామయపట్నం పోర్టు దాని అనుబంధ పరిశ్రమలు ప్రకాశం జిల్లాలోనే ఏర్పాటు చేయాలని కోరారు. కర్నూలు రోడ్డు బైపాస్ నుంచి బేస్తవారి పేట వరకు నాలుగు లైన్ల రోడ్డు, డివైడర్, సెంటర్ లైటింగ్ నిర్మాణం చేయాలన్నారు. పేర్నమిట్ట నుంచి పెళ్లూరు మధ్య ఔటర్ రింగ్ రోడ్డు కొత్తది నిర్మాణం చేయాలన్నారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్తు సరఫరా లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఆంధ్రకేసరి యూనివర్సిటికీ పూర్తి స్థాయి అనుమతులు, నిర్మాణం, నిధులు మంజూరు చేయాలన్నారు. నాగార్జున యూనివర్సిటీ తరహాలో అభివృద్ధి చేయాలని కోరారు. ట్రిబుల్ ఐటీ కాలేజీ ఒంగోలులో ఏర్పాటు చేయాలని కోరారు. త్రోవగుంట నుంచి చదలవాడ మధ్య సెంటర్ లైటింగ్, డిజిటల్ లైటింగ్, రెండు వైపులా ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. వల్లూరు చెరువు, పెళ్లూరు చెరువులను నెల్లూరు తరహాలో పర్యాటక స్థలంగా అభివృద్ధి చేయాలని కోరారు. నగరంలో వాహనాలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని సూచించారు. నగరంలోని అన్నీ సెంటర్స్‌లో యూరినల్స్ ఏర్పాటు చేయాలన్నారు.

కామ్రేడ్ కొరటాలకు ఘన నివాళి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

సిపిఎం రాష్ట్ర నేత కామ్రేడ్ కొరటాల సత్యనారాయణ జయంతి సందర్భంగా స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో సిపిఎం ఆధ్వర్యంలో మంగళ వారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ రైతు సమస్యలపై కొరటాల సత్య నారాయణ అనేక పోరాటాలు చేశారని అన్నారు. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడారని గుర్తు చేసుకు న్నారు. బాపట్ల, చెరుకుపల్లి ప్రాంతాల్లోని బంగపోత కార్మికుల సంక్షేమం కోసం కృషి చేశారని తెలిపారు. ముందుగా సిపిఎం మండల కమిటీ సభ్యులు పప్పుల ఆరోను కొరటాల చిత్రపటానికి పూలమాల వేసిన వాళ్ళ అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్, భట్టిప్రోలు మండల కార్యదర్శి జి సుధాకర్, ఎం సత్యనారాయణ, కె రామస్వామి, డి సత్యనారాయణ, జి నాగరాజు, ఎన్ దేవిడ్ పాల్గొన్నారు.



కొరటాల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

సబ్ కలెక్టర్ ప్రకార్ జైన్ హెచ్చరిక

ప్రజాశక్తి - ఇంకొల్లు

జిల్లాలో ఎక్కడైనా దుకాణం దారులు యూరియా, డిఎపి, మిశ్రమ ఎరువులు అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని సబ్ కలెక్టర్ ప్రకార్ జైన్ హెచ్చరించారు. కలెక్టర్ కార్యాలయంలో రైతు సంఘం ఆధ్వ ర్యంలో ఎరువులు, పలు రైతు సమస్యలపై కలెక్టర్ వెంకట మురళికి గ్రీవెన్స్ లో వినతి పత్రాలు అందజేసిన సందర్భంగా రైతు సమ స్యలు సావధానంగా విన్న కలెక్టర్ వెంటనే వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సబ్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులతో పాటు రైతు సంఘం నాయకులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా యూరియా, డిఎపి, మిశ్రమ ఎరువులు అధిక ధరలకు అమ్మిన, ఎరువులు పోటీ పెట్టిన క్షమించేది లేదని అన్నారు. తక్షణమే కట్టిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు సూచిం చారు. రైతు సంఘం నాయకుల సూచన మేరకు సహకార సంఘాలతో పాటు ఆర్‌బికెల్లో ఎరువులు అందు బాటులో ఉండేటట్లు చూడాలన్నారు. రైతులకు రబీ సాగులో ఎలాంటి ఎరువులు కొరత లేకుండా చేయాలని సూచించారు. కౌలు రైతులకు కేటాయించిన స్థాయిలో రుణాలు అందించలేదని, చాలా తక్కువ స్థాయిలోనే రుణాలు ఇచ్చారనే అంశాలపై లిడ్ బ్యాంకు మేనేజర్‌తో చర్చించారు. కేటాయించిన మేరకు రుణాలు అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కౌలు రైతులు గుర్తింపు కార్డులు ప్రస్తుత విధానంతో కాకుండా గ్రామ సభలు నిర్వహించి భూ యజమానితో సంబంధం లేకుండా కార్డులు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు సూచన మేరకు అదేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాగాణి నీటి విషయంలో ఇరిగేషన్ అధికారులతో సంప్రదించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈనం, ఎ స్టేట్ భూములు, రీ సర్వే జరిగిన గ్రామాల్లో వెబ్‌ల్యాండ్ సమస్యలను త్వరలో ఉన్నత అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీలు, మండల అధికారులతో పాటు, జిల్లా సర్వేయర్లు, జిల్లా సచివాలయ అధికారులు, బ్యాంకర్లు, రైతు సంఘం నాయకులు కృష్ణమూర్తి, నాగేశ్వరరావు, మోహనరావు, శ్రీనివాసరావు, జి



వ్యవసాయ, అనుబంధ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సబ్ కలెక్టర్

త్వరలో జాతీయ రహదారి ఫ్లైఓవర్ ప్రారంభం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రకాశం జిల్లా త్రోవగుంట నుండి తూర్పుగోదావరి జిల్లా కత్తిపూడి వరకు నిర్మించిన 216 జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా భట్టిప్రోలు మండలం సూరేపల్లి పంచాయతీలోని రైల్వే గేటుపై నిర్మించిన ఫ్లైఓవర్ వంతెనపై త్వరలో రాకపోకలకు అనుమతించనున్నట్లు తహశీల్దారు ఎం శ్రీనివాసరావు తెలిపారు. ఫ్లై ఓవర్ సమీపంలోని రైల్వే గేట్ వద్ద రైల్వే శాఖ అధికారులు, జాతీయ రహదారి అధికారులతో ఆయన మంగళవారం సమీక్షించారు. ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయినట్లు జాతీయ రహదారి అధికారులు తెలిపారని, అదే రీతిలో రైల్వే అధికారులు కూడా ఇక్కడ ఉన్న గేటును మూసివేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఫ్లై ఓవర్‌పై రాకపోకలకు అనుమతిస్తే రైల్వే గేటు మూసివేసే రైతులకు ఇబ్బంది లేని విధంగా కాలినడక మాత్రమే అవకాశం కల్పిస్తామని గుంటూరు రైల్వే డివిజనల్ సీనియర్ అసిస్టెంట్ ఇంజనీర్ పిఎస్ఎన్ శేషు తెలిపారు. కాగా జాతీయ రహదారి అనుమతి కోరుతూ కలెక్టర్‌కు నివేదించనున్నట్లు తెలిపారు. జాతీయ రహదారి నిర్మాణంతో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ బాగా పెరిగిందని, రైల్వే గేటు సమీపంలో భారీ వాహనాలు తప్పుకునేందుకు అవకాశం ఉండటం లేదన్నారు. దీని కారణంగా గేటు తీసిన 10 నుండి 15 నిమిషాల వరకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. ఈపాటికే జాతీయ రహదారి నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారని, రాతపూర్వకంగా తనకు నివేదిస్తే ఇద్దరి నివేదికలతో కలెక్టర్‌కు నివేదించి అనుమతి తీసుకోనున్నట్లు వివరించారు. అనుమతి రాగానే వారం రోజుల్లో ఫ్లైఓవర్‌పైకి అనుమతిచ్చి రైల్వే గేటు మూసి వేయనున్నట్లు తెలిపారు. రైల్వే గేటు మూసి వేయడంతో ఇక్కడ పనిచేసే ముగ్గురు సిబ్బంది వేతనాలు రైల్వే శాఖకు మిగులుతాయని, రైల్వేపై భారం తగ్గించుకొనేందుకు గేటు మూసివేయనున్నట్లు శేషు తెలిపారు. కార్యక్రమంలో రైల్వే న్యూ గుంటూరు పిడబ్ల్యు కె సుబ్బారెడ్డి, ఆర్ఐ శివరామకృష్ణ, సర్వేయర్ బి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



రైల్వే గేటు పరిశీలిస్తున్న అధికారులు



వాహనానికి జెండా ఊపుతున్న ఎమ్మెల్యే కొండయ్య

లాభసాటిగా వ్యవసాయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చీరాల

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు. మండలంలోని తోటవారిపాలెంలో మంగళవారం జరిగిన పొలం పిలు స్తొంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శాస్త్రవేత్తలు చెప్పినట్లు మేలైన యజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు పొందాలని చెప్పారు. జెండా ఊపి కార్య క్రమంను ప్రారంభించారు. జిల్లా వనరుల కేంద్రం డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ విజయనిర్మల మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ, అనుబంధ రంగాల సాంకేతిక సమాచార పరి జ్ఞానాన్ని చేరవ చేస్తున్నట్లు తెలిపారు. తక్కువ పెట్టుబడి, అధిక ఉత్పత్తి దిశగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. క్షేత్ర సమస్యలకు తక్షణ పరిష్కారం సూచించనున్నట్లు తెలిపారు. శాస్త్రవేత్త మురళీధర్ నాయక్ వరి, మొక్కజొన్న పంటలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు వివరించారు. కార్యక్రమంలో బాపట్ల ఎడిఎ రత్నకుమారి, పశు వైద్యాధికారి డాక్టర్ పావని, ఎఎంసి సెక్రెటరీ రాణి పాల్గొన్నారు.



సబ్ జైలు సందర్శనలో న్యాయమూర్తి పార్థసారథి

సబ్‌జైలును సందర్శించిన జడ్జి

ప్రజాశక్తి - రేపల్లె

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవిఎస్‌బిజి పార్థసారథి స్థానిక సబ్ జైలును మంగళవారం సందర్శించారు. జైలు గదులను పరిశీలించారు. జైల్లో ఖైదీల వసతులు, భోజన సౌకర్యం గురించి, ఏ నేరాల్లో ఎంత కాలం నుండి సబ్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నారనే వివరాలు ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. క్షణికావేశంలో చేసిన నేరాలకు, దొంగతనం, హత్యా నేరం క్రింద శిక్ష అనుభ విస్తున్న వారి శిక్షా కాలం పూర్తయిన అనంతరం సత్ప్రవర్తన తో మెలగాలని చెప్పారు. ఒకసారి తప్పుచేసి జైలుకువచ్చి కుటుంబ సభ్యులకు దూరంగా ఉండటం వారిలో మానసిక వేదనకు గురికాకుండా శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు మారు తున్న పరిస్థితులకు అనుగుణంగా రిమాండ్ ఖైదీలుగా ఉండకూడదని అన్నారు. డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ గుంటూరు సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ లీలావతి, బార్ అసోసియేషన్ ప్యానల్ అడ్వకేట్లు కె శ్రీవాణి, జి కుమార్ బాబు, సబ్ జైలు అధికారి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



అన్నం వడ్డిస్తున్న ట్రస్టు ప్రతినిధులు

అన్నదానం

ప్రజాశక్తి - వేటపాలెం

మనిషి అన్నదానంతోనే సంతృప్తి వ్యక్తం చేస్తాడని బట్ల మోహనరావు, పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మోహనరావు అన్నారు. చీరాల మండలం జాండ్రపేటలో ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదానం చేశారు. బాపట్ల వాస్తవ్యులు ఏక శ్రీనివాస్, వాగ్దేవి దంపతులు 60మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో గుత్తి వరంజ్యోతి, రోహిణి కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ నక్క ఆనందబాబు

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - వేమూరు

చుండూరు మండలం వలివేరు గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం మంగళవారం నిర్వహిం చారు. సభలో శాసన సభ్యులు ఆనందబాబు మాట్లాడా రు. సంక్షోభంలోనూ సంక్షేమం అందిస్తూ ప్రజల చేత 'ఇది మంచి ప్రభుత్వం' అనిపించుకుందని అన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం పట్ల ప్రజల అభిప్రా యాన్ని, వారి సమస్యలు తెలుసుకుంటూ స్టిక్కర్లను అతి కించారు. గ్రామసభలో ప్రభుత్వ ప్రగతిని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో వంద రోజులు పాలన పట్ల ప్రజలు విశ్వాసం వెలుబుచ్చుతూ ఇది మన ప్రభుత్వమని అన్నారు. వందరోజుల పాలనలో ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని గుర్తు చేశారు. గత ఐదేళ్ల కాలంలో పాలన గాడి తప్పి ప్రజలకు భద్రత కరువైందన్నారు. చంద్రబాబు పాలనలో అన్ని వర్గాలకు భరోసా కల్పిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు. సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి వై పిచ్చిరెడ్డి, టీడీపీ, జనసేన నాయకులు, ఎంపిడిఓ, తహశీల్దారు పాల్గొన్నారు.



బాధితులకు సహాయం అందజేస్తున్న వాడరేవు విద్యార్థులు

బాధిత కుటుంబాలకు వితరణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఇటీవల కృష్ణా నదికి సంభవించిన వరదల భట్టిప్రోలు మండలం పెదలంక, పెసరలంక గ్రామాల్లో పాఠశాల విద్యార్థుల కుటుంబాలకు మంగళవారం చీరాల వాడరేవు జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు బియ్యం, నిత్యవసర సరుకులను అందజేశారు. వాడరేవు పాఠశాల హెచ్ఎం కె శ్రీనివాసరావు, షేక్ ఇలియాజుద్దీన్, పి నారాయణ, ఎంఎస్ మీర్జాన్, పి వెంకట్, వి శ్రీనివాస రావు చేతుల మీదుగా 50 కుటుంబాలకు సహాయం అందజేశారు. కార్యక్రమంలో పెసర్లంక జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్ఎం మహబూబ్ బాషా, మండల పరిషత్తు పాఠశాల హెచ్ఎం వి సురేష్ కుమార్, పి శేషుబాబు, వి సత్యనారాయణ, టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జడ్‌పి సిఇఒను కలిసిన సుబ్బయ్య

ప్రజాశక్తి - నిజాంపట్నం

ఉమ్మడి గుంటూరు జడ్పీ సీఈఓగా బాధ్యతలు చేపట్టిన వి జ్యోతిబసును నిజాంపట్నం జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.

దామచర్ల సత్యకు అభినందనలు

ప్రజాశక్తి--కొండపి:

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ పోర్ట్స్ మరియు హార్బర్స్ నిర్వహణ కమిటీ (మారిటైమ్) ఛైర్మన్‌గా ఎంపిక చేయడం జరిగింది. ఈ పదవి వచ్చిన సత్యకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామితోపాటు మాజీ ఏఎంసి ఛైర్మన్ జి.రామయ్యచౌదరి, మండల పార్టీ అధ్యక్షులు బి.యలమందనాయుడు, రాష్ట్ర నాయకులు వసంతరావు, రావిపాటి సీతమ్మ, బి.నారాయణస్వామి, నరసారెడ్డి, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, దామా మురళి, మారెడ్డి సుబ్బారెడ్డి, అబ్బిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కాలేషా, మండలంలోని తేదేపా నాయకులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

బలహీనవర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

'ఇది మంచి ప్రభుత్వం'లో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

బడుగు బలహీనవర్గాల సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. హనుమంతునిపాడు మండలంలోని కొండారెడ్డిపల్లిలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కనిగిరి పట్టణంలో అన్న క్యాంటీన్ ప్రారంభించటం జరిగిందన్నారు. వైసీపీ పాలనలో గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేసిందని, ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు వందల కోట్ల రూపాయలు మంజూరు చేసి పంచాయతీలకు ప్రాణం పోసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కూటమి ప్రభుత్వమన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్ర

మండలంలోని అన్ని గ్రామాలకు త్రాగునీరు కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.దిలీప్ కుమార్, ఎంపీడీవో కె.లలిత, పంచాయతీరాజ్ శాఖ ఏఈ బ్రహ్మయ్య, హౌసింగ్ ఏఈ కొండయ్య, శ్రీకాంత్, వెలుగు ఏపిఎం నారాయణరావు, మండల విద్యాశాఖ అధికారి గుర్రం పెద్దిరాజు, వైద్య శాఖ అధికారి సందీప్ కుమార్, మస్తాన్ షరీఫ్, మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతి రెడ్డి, సర్పంచ్ పలుకూరి దేవకరునమ్మ, దొడ్డి చింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, నియోజకవర్గ 108 కోఆర్డినేటర్ కత్తి తిరుపాల్, కుందరు నారాయణరెడ్డి, మురహరి నరసయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు కురాకు బాలనారాయణ, చావలి వెంకటేశ్వర్లు, బుసి రామకోటిరెడ్డి, గంగిరెడ్డి రమేష్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు గుమ్మ కొండయ్య, తాతపూడి బుజ్జి, మాజీ ఎంపీటీసీ ఆవులయ్య, కోతుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కంభం రూరల్: ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కంభం మండలం, తురిమెళ్ళ పంచాయతీలో నిర్వహించిన ప్రజావేదికలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని ఆర్‌బికె సెంటర్‌లో ఏర్పాటు చేసిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ప్రజావేదిక సభలో ఆయన మాట్లాడారు. గత వైసిపి పాలనలో పంచాయతీల అభివృద్ధిని గాలికి వదిలేసి సర్పంచ్ అధికారాలను నిర్వీర్యం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాదా సుభద్ర, జడ్పీటీసీ కొత్తపల్లి జ్యోతి, మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ, మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీను, కేతం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పుల్లలచెరువు: పుల్లలచెరువు మండలంలోని ఐటివరం పంచాయతీలో మంగళవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అన్నీ అమలు చేస్తామన్నారు. మార్కాపురంను ప్రత్యేక జిల్లా హామీని నెరవేరుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పయ్యాల ప్రసాదు, నాయకులు కాకర్ల కోటయ్య, శనగ నారాయణరెడ్డి, బోగోలు వెంకట సుబ్బారెడ్డి, పొట్ల గోవిందులు, బిజెపి నాయకులు నాగేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షుడు కొరారి అచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఐటివరంలో మాట్లాడుతున్న గూడూరి ఎరిక్షన్‌బాబు



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

జాబ్‌మేళా వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 27న జరగనున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర కోరారు. ఇందుకు సంబంధించిన గోడపత్రికను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, డిప్లొమా, బి.టెక్, పిజి చదివిన నిరుద్యోగులు పాల్గొనవచ్చన్నారు. మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 9988853335 లేదా 8008822821, 7997151082 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

దామచర్ల సత్యకు మంత్రి స్వామి అభినందనలు

ప్రజాశక్తి-టంగుటూరు

ఎపి మారిటైం (ఓడరేవులు, జలమార్గాలు) ఛైర్మెన్ దామచర్ల సత్యని మంత్రి స్వామి మంగళవారం అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.



సత్యను అభినందిస్తున్న మంత్రి స్వామి



దామచర్ల సత్యని అభినందిస్తున్న రామా గోపి

జరుగుమల్లి నాయకుల అభినందనలు

ప్రజాశక్తి-టంగుటూరు

జరుగుమల్లి మండల నాయకులు అభినందనలతో ముంచెత్తారు. సత్యాకి అభినందనలు తెలిపిన వారిలో రామా గోపి కొణిజేడు, ఈదర ప్రభాకర్ కారుమంచి, జరుటుమల్లి మండల టిడిపి అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు, కామేపల్లి మాజీ సర్పంచి ఏలూరి రాంబాబు, మక్కెన వెంకట్రావు, అన్నాబత్తిన వెంకటేశ్వర్లు, చెవుటూరి రాయకృష్ణ, అత్తింటి రాము, కొమ్మాలపాటి కృష్ణ, వట్టిగుంట శివాజి, పాతూరి కోటేశ్వరరావు, నలదల రామారావు, దగ్గుమాటి సుబ్బారెడ్డి, యర్రా కిరణ్, బత్తిన పూర్ణచంద్రరావు, చదలవాడ బ్రహ్మేంద్రం, కొమ్మాలపాటి మనోజ్ తదితరులు ఉన్నారు.



ఎస్ఐ సుమన్‌ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

ఎస్‌ఐకి ఘన సన్మానం

ప్రజాశక్తి-సిఎస్ పురం

సిఎస్ పురం ఎస్ఐగా భాద్యతలు చెపట్టిన ఆర్.సుమన్‌ను పలువురు టీడీపీ నాయకులు పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఘనంగా సన్మానించారు. జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్‌బాష, కోవిలాంపాడు పంచాయతీ టీడీపీ అధ్యక్షుడు షేక్ నాయబ్‌రసూల్, పాలపర్తి నారాయణరావు, షేక్ కలీంలు ఎస్ఐ ఆర్.సుమన్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

టూరిజం శాఖ డైరెక్టర్‌గా గౌతంరాజు

ప్రజాశక్తి-త్రిపురాంతకం




గౌతంరాజు

ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ డైరెక్టర్‌గా జనసేన నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ పాకనాటి గౌతంరాజును మంగళవారం ప్రభుత్వం నియమించింది. ఈయన జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో యర్రగొండపాలెం నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థిగా పోటీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని జనసేన నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు.

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

వరద బాధితు సహాయార్థం మండలంలోని లింగంగుంట్ల టిడిపి ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. సేకరించిన రూ.51 వేల నగదును పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బూసి బాలకోటిరెడ్డి, కేతిరెడ్డి కొండారెడ్డి, భూసి రామకోటిరెడ్డి, భూత్ ఇంచార్జ్ కేతిరెడ్డి నాగేందర్ రెడ్డి, కేతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కాటినేని చెన్నయ్య, గుండ్లకుంట్ల దస్తగిరి, రామినేని శ్రీను, చీకటి వెంకట సుబ్బయ్య, సుమిత్ర తిరుపతిరెడ్డి, ఎల్నాటి కోటయ్య పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకి విరాళం అందజేస్తున్న మాజీ సైనికులు

మాజీ సైనికుల విరాళం

ప్రజాశక్తి- గిద్దలూరు

ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి మాజీ సైనికులు వరద బాధితులకు రూ.70 వేలు విరాళం అందజేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ మాజీ సైనికులు సాయమందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అంకన్న, ఎం.కోటిరెడ్డి, ఎస్.వేణు గోపాల్ రావు, మానం వెంకటరెడ్డి, సిహెచ్ లక్ష్మణ్ బాబు, డిఎన్ ప్రసాద్, ఒ.శ్రీనివాసులు, కెపి వెంకటేశ్వ ర్లు, పి.శ్రీనివాసులు, పుల్లయ్య, శివారెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం: మంత్రి

ప్రజాశక్తి-పొన్నలూరు



మాట్లాడుతున్న మంత్రి స్వామి

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పొన్నలూరు మండలంలోని చవటపాలెం గ్రామంలో మంత్రి స్వామి పర్యటించారు. మంత్రికి గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం పేదల ప్రభుత్వమన్నారు.గత వైసిపి రాక్షస పాలనలో అన్నా క్యాంటీన్లను రద్దుచేసి పేదల కడుపు కుడితే ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్లను ప్రారంభించి పేదల కడుపు నింపామన్నారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు వివరించారు. ఎస్సీ కాలనీకి ఆర్వో ప్లాంటు మంజూరు చేస్తాన్నారు. దీపావళి నుంచి అర్హులైన మహిళలందరికీ గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అనుమలు సాంబశివరావు, మండవ ప్రసాదు, పల్లపోతు ప్రసాదు, కర్ణ కోటిరెడ్డి, ఉన్నం శీను తదితరులు పాల్గొన్నారు.

ఎర్రబాలెం ఎస్సి కాలనీలో దాహం కేకలు

అధికారుల స్పందించకుంటే ధర్నా చేస్తాం: సిపిఎం

ప్రజాశక్తి-దొనకొండ

దొనకొండ మండల కేంద్రానికి శివారులో ఉన్న ఎర్రబాలెం గ్రామంలో ప్రజలు గుక్కెడు నీటికి అవస్థలు పడుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య తెలిపారు. మంగళవారం గ్రామంలో పలు ప్రాంతాలు సందర్శించిన ఆయన మాట్లాడుతూ ఎర్రబాలెం గ్రామంలో పశువులకు తాగడానికి, ప్రజలకు వాడుక నీరుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత రెండు నెలలుగా డీప్ బోర్లు, చేతి పంపులు మరమ్మతులకు నోచుకోకపోవడంతో గ్రామ ప్రజలు నీటికి నోచుకోక శివారులోని వ్యవసాయ బోర్ల వద్ద నుండి తెచ్చుకుంటున్నారని వివరించారు. గ్రామంలోని కృష్ణసాయి నగర్, దళిత కాలనీలు మూడు ప్రాంత ప్రజలు నీటి ఎద్దడిపై అంజయ్య వద్ద వాపోయారు. అధికారులు ప్రజాప్రతినిధులు త్వరగా స్పందించి వెంటనే డీప్‌బోర్లు, చేతి పంపులు మరమ్మతులు చేయించాలన్నారు. సమీపంలోనే సాగర్ నీరు వృథాగా పోతున్నా ఈ గ్రామానికి నీరు అందించడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. క్రిస్టియన్ పాలెంకు సాగర్ నీళ్ల పైపులైను ఉన్నా మరమ్మతులతో ట్యాంకు కలెక్షన్ లేక మంచినీటికి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. యర్రపాలెంలోని ప్రజలనీటి సమస్యను సత్వరం అధికారులు పరిష్కరించాలని లేనియెడల గ్రామస్తులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కుందుర్తి అనిల్, ఆ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కాలనీవాసులతో మాట్లాడుతున్న అంజయ్య



ఎమ్మెల్యేకి చెక్కు అందజేస్తున్న దాతలు

సిఎం సహాయ నిధికి రూ.లక్ష వితరణ

ప్రజాశక్తి-మార్కాపురం

విజయవాడ వరద బాధితులకు మార్కాపురం పట్టణంలోని శ్రీసాధన విద్యా సంస్థల తరుపున రూ.లక్ష సాయం అందజేశారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ద్వారా సిఎం సహాయ నిధికి మంగళవారం రూ.లక్ష చెక్కును డైరెక్టర్ జిఎల్ రమేష్‌బాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తుపాకుల క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బాధితులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-పొదిలి

మరిపూడి మండలంలో పిడుగులు పడి మేకలు చనిపోయి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, చనిపోయిన ఒక్కొక్క మేకకు పదివేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని ఏపీ గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు, కార్మిక సంఘం సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ఎమ్మార్వో జ్వాలా నరసింహారావుకు బాధితుడ్ని ఆదుకోవాలని, వాస్తవమైన నష్టాన్ని అంచనా వేసి వెంటనే ప్రభుత్వానికి రిపోర్ట్ పంపాలని అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 23వ తేదీన మర్రిపూడి మండలం అంకేపల్లి పంచాయతీలోని సన్నమూరు గ్రామం పరిసర పొలాల్లో సాయంత్రం మూడు గంటల సమయంలో అకాల వర్షానికి వాడపల్లి మీరావలి అనే మేకల కాపరికి సంబంధించిన 11 మేకలు అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందన్నారు. వీటి మొత్తం నష్టం సుమారు రూ.2.50 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్రెలకాపరుల సంఘం జిల్లా నాయకులు కొండరాజు, జయరాం, స్థానిక మాజీ సర్పంచ్ లుకల, వెటర్నరీ అసిస్టెంట్ అమృత వర్షిని తదితరులు పాల్గొన్నారు.



తనిఖీల భయంతో షాపులు మూసివేయడంతో నిర్మానుష్యంగా మారిన కోట్ల బజార్

దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి- కనిగిరి

కనిగిరి పట్టణంలో మంగళవారం తూనికలు, కొలతల శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. అధికారులు వస్తున్నారనే సమాచారంతో షాపులను మూసివేశారు. దీంతో పట్టణంలోని కొట్లబజారు, బుడ్డి చావిడి సెంటర్, నాజ్ సెంటర్, రామాలయం వీధి, ఉప్పురోడ్డు ప్రాంతాల్లోని వ్యాపారులు తమ షాపులను మూసివేయడంతో నిర్మానుష్యంగా మారింది. పొదిలి లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ ఎస్.కె మొహిసిన్ ఉప్పురోడ్డులోని ఒక హార్డ్‌వేర్ షాపు, ఒక ఫ్యాన్సీ షాపును తనిఖీ చేసి నిబంధనలకు వ్యతిరేకంగా విక్రయాలు జరుపుతున్నట్లు గుర్తించారు. నిర్వాహకులకు జరిమానా విధించారు.



వ్యాపారులకు జరిమానా విధిస్తున్న అధికారులు

క్రీడలతో శారీరక దారుఢ్యం

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి -మార్కాపురం రూరల్

క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో స్టేట్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే నారాయణరెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలలో మార్కాపురం నియోజకవర్గంలోని అండర్–14, అండర్ –17 బాల బాలికల విభాగంలో పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ క్రీడలు భవిష్యత్తుకు పునాది అన్నారు. క్రీడల్లో బాగా రాణించిన వారు చదువుల్లో కూడా ముందు ఉంటారని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సర్వసాధారణమన్నారు. భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని మార్కాపురం, తర్లుపాడు, కొనకణమిట్ల, పొదిలి మండలాలకు చెందిన విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

బీసీల పక్షపాతి చంద్రబాబు

బత్తుల వెంకటేష్ యాదవ్

ప్రజాశక్తి- పొదిలి

బీసీల కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, ఈరోజు విడుదల చేసిన నామినేటెడ్ పదవుల్లో బీసీలకు పెద్దపీట వేశారని ప్రకాశం జిల్లా టిడిపి యువ నాయకులు బత్తుల వెంకటేష్ యాదవ్ తెలిపారు. బత్తుల వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ బీసీల కోసం గత ఐదేళ్లుగా నిరంతరం శ్రమిస్తున్న తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ యాదవ్‌కు ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌గా ఇవ్వడం మా అందరికి చాలా ఆనందదాయకమని, అలాగే కష్టపడే ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తారని ఈ పదవులు చూస్తుంటే అర్థమవుతుందన్నారు. రాష్టంలో నామినేట్ కార్పొరేషన్ పోస్టుల్లో 90 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు స్థానం కల్పించడం దేశంలో ఏ నాయకుడు చేయలేదని కొనియాడారు. చంద్రబాబు ఒక విజినరీ లీడర్ అని అనిపించుకున్నారని, అంతేకాకుండా ఎస్సీ ఎస్టీ బీసీల కోసం నిరంతరం పోరాడి జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన నూకసాని బాలాజీ కృషి మరువలేని దని ప్రతి కార్యకర్తకు భరోసానిస్తూ నేనున్నానంటూ ధైర్యం నింపిన వ్యక్తి నూకసాని బాలాజీ అన్నారు. ఆయన కృషి వల్లనే ఈరోజు జిల్లాలో ఏడుకు ఆరు సీట్లు కైవసం చేసుకున్నామని అలాంటి వ్యక్తికి ఈరోజు ఈ పదవి రావడం మాకు చాలా ఆనందకరంగా సంతోషాన్నిచ్చిందన్నారు. మా అధ్యక్షులు బాలాజీ పై నమ్మకం ఉంచి మహెూత్తరమైన బాధ్యతను అప్పగించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారికి, రాష్ట్ర మంత్రివర్యులు అన్న లోకేష్ గారికి అలాగే రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్ల శ్రీనివాసరావు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



నూకసాని బాలాజీకి స్వీటు తినిపిస్తున్న వెంకటేశ్ యాదవ్

ఇళ్ల నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సంతనూతలపాడు ఎంపీడీవో కార్యాలయంలో ఇళ్ల నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి ఉషారాణి హౌసింగ్ పురోగతిపై అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ఎం.వెంకట స్వామి ఎంపీడీవో రాఘవేంద్ర, తహసీల్దార్ వి.ఆదిలక్ష్మి, ఏపీవో వాసంతి, ఏపీఎం సుధాకర రావు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్‌లు పాల్గొన్నారు.



పూడిక తీస్తున్న దృశ్యం

కాలువల్లో పూడికతీత

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

మండల కేంద్రమైన సిఎస్ పురంలోని పామూరు రోడ్డులో ఉన్న డ్రైనేజీ కాలువను ఎట్టకేలకు అధికారులు మంగళవారం శుభ్రం చేయించారు. పామూరు రోడ్డులో కొల్లు రవీంద్ర గృహం వద్ద నుంచి డ్రైనేజీ కాలువ పుడుకుపోయి గ్రామంలోని మురికి నీరంతా ఆ ప్రాంతంలో చేరి దాదాపు మూడు నెలలుగా దుర్వాసన వెదజల్లుతుండడంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ నేపథ్యంలో సిపిఎం మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు ఈ సమస్యపై దృష్టి సారించి పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్, అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చారు. ఈఓపిఆర్డి సుందరరామయ్య, శేషారెడ్డి, కొల్లు రమణయ్యలు దగ్గరుండి సైడ్ కాలవను శుభ్రం చేయించారు.

నాయకులతో సమావేశం

ప్రజాశక్తి-పీసీపల్లి

1500 మంది ఓటర్లు దాటితే కొత్త బూత్‌లను ఏర్పాటు చేస్తామని తహశీల్దార్ సిహెచ్ ఉష తెలిపారు. మంగళవారం రాజకీయ పార్టీల నాయకులతో బూత్ లెవెల్ ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిటి ఎం.శ్రీనివాసులు, మండల టిడిపి అధ్యక్షులు వేమూరి రామయ్య, కసిరెడ్డి హనుమా రెడ్డి, కృష్ణారెడ్డి, సిపిఎం నాయకులు మహేష్ పాల్గొన్నారు.



విద్యుత్ సరఫరా అవుతున్న స్తంభం

స్తంభానికి విద్యుత్ సరఫరా

ప్రజాశక్తి- రాచర్ల

రాచర్ల మండలం అనుమలవీడు గ్రామం కొత్త మసీదు బజారులో ఇనుప విద్యుత్ స్థంబము నుండి విద్యుత్ సరఫరా అవుతోందనీ, గతములో దీనిపై అనేక మార్లు విద్యుత్ అధికారులకు పిర్యాదు చేసినప్పటికి ఇంత వరకు ఎలాంటి చర్యలు లేవనీ గ్రామస్తులు వాపోయారు. పిల్లలు పెద్దలు అటుగా వెళ్లాలంటే హడలిపోతున్నారని, ఇక్కడ ఏప్పుడు ఏము ప్రమాదం సంభవిస్తుందేమోనని స్థానిక ప్రజలు ఆందోళనకు గురౌతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని ధర్నా

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అక్టోబర్ ఒకటో తేది నుంచి నూతన మద్యం విధానం అమలు చేస్తామంటున్నారు.. కనుక మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజస్ కార్పొరేషన్ సేల్స్‌మెన్‌లు, సూపర్‌వైజర్లు కోరారు. ఈ మేరకు యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాలకు చెందిన వారంతా మార్కాపురంలోని ఐఎంఎల్ డిపో మేనేజర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఐఎంఎల్ డిపో మేనేజర్ రాధాకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మద్యం దుకాణాల సేల్స్‌మెన్‌లు, సూపర్ వైజర్లు సంఘం నాయకులు గర్నెపూడి విలియం కేరి, రాములు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తాము ప్రభుత్వ వైన్ షాపులలో సేల్స్‌మెన్‌లు, సూపర్‌వైజర్లుగా పని చేస్తున్నామన్నారు. ఉద్యోగ భద్రత కోసం ఏపి ఎస్‌బిసిఎల్ ఎండిని ఉద్యోగ భద్రత కోసం కలవగా మూడు రోజుల్లో ఏదో ఒక నిర్ణయం చెబుతామన్నారు. కానీ ఎటువంటి పిలుపు లేదన్నారు. దీంతో తమలో అభద్రతా భావం పెరుగుతుందని వాపోయారు. తమకు ఏజెన్సీల నుంచి పిఎఫ్, ఈఎస్ఐలు ఇప్పటికి కూడా బకాయిలు ఉన్నాయని తెలిపారు. జీవో నెంబర్ 357/2019 ద్వారా సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో మద్యం దుకాణాలు నియమించడం జరిగిందన్నారు. ఈ జీవోలో మాకు 7, 8లో ప్రతి సంవత్సరం కూడా బోనస్ ఇస్తామని తెలిపిన విషయం గుర్తు చేశారు. కానీ అవి మాకు అందలేదని వాపోయారు. వీటి మీద తగు విచారణ జరిపి ఇచ్చిన జీవో ప్రకారం అందరికీ శ్రమ దోపిడి లేకుండా మా బకాయిలు చెల్లించాలని కోరారు. తమకు 35 సంవత్సరాలు వయస్సు దాటి పోవడంతో ప్రైవేటు కంపెనీలకు కూడా అర్హత లేకుండా పోయిందన్నారు. దీంతో తమ కుటుంబాలు బజారున పడే అవకాశం ఉందన్నారు. కాబట్టి మాకు వేరొక ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్‌లో ఎక్కడైనా ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మద్యం దుకాణాల సేల్స్‌మెన్‌లు, సూపర్ వైజర్లు సురేష్, రమణారెడ్డి, కోటేశ్వరరావు, షేక్ మాబు హుస్సేన్, వెంకటేశ్వర్లు, రత్నం, అహరోన్ తదితరులు పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి
7
బుధవారం 25 సెప్టెంబర్ 2024

అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - కారంచేడు

కారంచేడులో అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తున్న మోషే అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మద్యం విస్తరిస్తున్నాడనే సమాచారంతో పోలీసులు అతని ఇంటిని మంగళవారం తనిఖీ చేశారు. అతని వద్ద నుంచి 25 క్వాటర్ బాటిళ్ల మద్యం స్వాధీనం చేసుకొని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ వెంకటరావు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి - పీసీపల్లి

నలుగురు జూదరులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.48,500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ జి కోటయ్య తెలిపారు. మండలంలోని గుంటూరు లింగన్న పాలెం పొలాల్లో పేకాట ఆడుతున్న వారిని పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి రూ.48వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. వీరిని కోర్టుకు హాజరపరచినట్లు తెలిపారు. కోడిపందెం, బెట్టింగ్ వంటివి ఆడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఉపాధి పనుల్లో అక్రమాలు

ప్రజాశక్తి - సిఎస్ పురం రూరల్

బోగస్ మస్టర్లు వేసి, చేసిన పని కంటే ఎక్కువ పని చేసినట్లు కొలతలు చూపించి ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు పాల్పడినట్లు సామాజిక తనిఖీ డిఆర్పీలు తెలిపారు. మండలంలోని వి భైలు గ్రామంలో మంగళవారం సామాజిక తనిఖీ గ్రామ ప్రజా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక తనిఖీ బృందం తనిఖీల్లో తేల్చిన వివరాలను సభలో చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎపిఒ వాక్యావతి, సామాజిక తనిఖీ బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు 30శాతం ఐఆర్ ప్రకటించాలి

ప్రజాశక్తి - కొత్తపట్నం

ప్రభుత్వ ఉద్యోగులకు 30శాతం ఐఆర్ ప్రకటించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పర్రే వెంకలరావు డిమాండ్ చేశారు. స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎం శ్రీదేవిని కలిసి అసోసియేషన్ సభ్యత్వ నమోదు చేసినట్లు తెలిపారు. ఉద్యోగులకు రావలసిన ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి మద్దిరాల శరత్ చంద్ర బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో ఆంగ్ల మాధ్యమం బోధిస్తున్న ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలని కోరారు. ఆంగ్ల మాధ్యమాన్ని బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పల్లె తిరుపతి స్వామి, మండల అధ్యక్షులు నన్నేసాన్ని భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి కొపోలు కిషోర్ కుమార్, ట్రెజరర్ చెక్క కోటేశ్వరరావు, చిటితోటి రామకృష్ణారావు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న కృష్ణకుమారి

'ఇది మంచి ప్రభుత్వం'

ప్రజాశక్తి - మేదరమెట్ల

మండలంలోని డైయవాలరావురులో 'మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఆర్డీఒ జి రవీంధర్ పాల్గొని వంద రోజుల్లో ప్రభుత్వం చేసిన మంచి గురించి వివరించారు. ఎంపిడిఒ బి సురేష్ బాబు, సిడిపిఓ ఎ కృష్ణకుమారి, డిటి మెహతాజ్, టిడిపి నాయకులు చెన్నుపాటి హరిబాబు పాల్గొన్నారు.

మట్టి తరలిస్తున్న వారిపై కేసు నమోదు

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని రేణింగవరం గ్రామంలోని ఊర చెరువు నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్న 8 మందిపై కేసు నమోదు చేసినట్లు రేణింగవరం ఎస్ఐ బి వినోద్ బాబు తెలిపారు. మట్టి తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లను ఒక ప్రోక్లైన్‌ను సోమవారం అదుపులోకి తీసుకున్నారు.

సత్తా చాటిన పెదరాజుపాలెం విద్యార్థులు

ప్రజాశక్తి - సిఎస్ పురం రూరల్

మండల స్థాయి పాఠశాల ఆటల పోటీల్లో పెదరాజుపాలెం విద్యార్థులు సత్తా చాటారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14, 17 విభాగాల్లో మండల స్థాయి ఆటలు పోటీలు పెదరాజుపాలెం జెడ్పి ఉన్నత పాఠశాల వద్ద సోమ, మంగళవారాల్లో నిర్వహించారు. మండలంలోని ఏడు జెడ్పి ఉన్నత పాఠశాలలు, కెజిబివి పాఠశాల విద్యార్థులు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో పాల్గొన్నారు. ఖోఖో పోటీల్లో అండర్ 14 విభాగంలో పేదరాజుపాలెం విద్యార్థులు ప్రథమ, సి నాగులవరం విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. అండర్ 17 విభాగంలో పెదరాజుపాలెం విద్యార్థులు ప్రథమ, సిఎస్‌పురం విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. కబడ్డీ పోటీల్లో అండర్ 14 విభాగంలో సిఎస్‌పురం ప్రథమ, పేదరాజపాలెం ద్వితీయ స్థానం, అండర్ 17 విభాగంలో సీనాగులవరం ప్రథమ, డిజిపేట ద్వితీయ స్థానం సాధించాయి. వాలీబాల్ పోటీల్లో అండర్ 14 విభాగంలో నల్లమడుగుల ప్రథమ, సినాగులవరం ద్వితీయ స్థానం, అండర్ 17 విభాగంలో పెదరాజుపాలెం ప్రథమ, నల్లమడుగుల ద్వితీయ స్థానం సాధించారు. విజేతలకు మంగళవారం రాత్రి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం అరియారం సురేష్, ఎస్ఎంసి చైర్మన్ ఓబయ్యా, పీడీలు కాజా మస్తాన్, నాయబ్ రసూల్, వంశీ, ఇండ్ల ప్రసాద్, చంద్ర, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

వీల్‌చైర్లు, ర్యాంపులు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - వేటపాలెం

దివ్యాంగులకు వీల్ చైర్లు, ర్యాంపులు ఏర్పాటు చేసి జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లును మంగళవారం కోరారు. గత కొన్నేళ్లుగా పోలీసు స్టేషన్లో ఫిర్యాదులు ఇవ్వటానికి వచ్చినప్పుడు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫిర్యాదులు ఇవ్వటానికి వచ్చినప్పుడు వీల్ చైర్లు, ర్యాంపులు లేకపోవడంతో శారీరకంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తాము సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. స్పందించిన సౌత్ కోస్టల్ గుంటూరు రేంజ్ ఐజి అన్ని పోలీస్ స్టేషన్లలో దివ్యాంగులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించి వీల్ చైర్లు, ర్యాంపులు ఏర్పాటు చేయమని ఆదేశించారు. నెలలు గడుస్తున్నా తమ స్టేషన్ పరిధిలో దివ్యాంగులకు ఎటువంటి వసతులు కల్పించలేదని పేర్కొన్నారు. గుంటూరు రేంజ్ ఐ.జి ఇచ్చిన ఆదేశారలు జత పర్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా కార్యదర్శి పి అనిల్ నాయుడు, సాలెహ, రవితేజ, నాగ శ్రీను పాల్గొన్నారు.



ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లును కలిసిన వికలాంగులు

గేదెల దొంగలకు గ్రామస్తుల దేహశుద్ధి

ప్రజాశక్తి - మేదరమెట్ల

మండలంలో సుమారు వందలకుపైగా గేదెలను అపహరించి అమ్ముకుంటున్న దొంగల ముఠా కొరిసిపాడు మండలంలోని పి గుడిపాడు గ్రామంలో మంగళవారం పట్టుబడ్డారు. కొన్ని వందల గేదెలను అపహరించి అమ్ముకుంటున్నారు. నాలుగు జిల్లాల్లో అధిక సంఖ్యలో ప్రజలు తమ గేదె పోయిందంటే తమ గేదె పోయిందని కొరిశపాడు పోలీసు స్టేషన్‌కు పోటెత్తుతున్నారు. మండలానికి చెందిన రేగుల నాగర్జున, శ్రీనివాసరావు, తమ్మవరం గురుస్వామితోపాటు మరొకరు పరారీలో ఉన్నారు. ఈ నలుగురు కలిసి వందల సంఖ్యలో నాలుగు జిల్లాల్లో గేదెలను అపహరించి అమ్ముకున్నారు. దీనిలో భాగంగా పి గుడిపాడు గ్రామంలో ఈపాటికే ఐదు గేదలు అపహరణకు గురయ్యాయి. దీనిని గ్రామస్తులు ఛాలెంజ్‌గా తీసుకొని సోమవారం రాత్రి కాపు కాసి పట్టుకున్నారు. గేదెలను తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకొని దేహశుద్ధి చేశారు. వారిని కోరిశపాడు పోలీసు స్టేషన్‌లో అప్పగించారు. పోలీస్ వారి సమాధానం సరిగ్గా లేకపోవడంతో ఎవరి గేదెలు పహరణకు గురయ్యాయో వారంతా కొరిశపాడు స్టేషన్‌కు చేరుకున్నారు. గేదలను తరలిస్తున్న వాహనాన్ని ఆపి ప్రశ్నించడంతో వారి సమాధానం సరిగ్గా లేకపోవడంతో వాహనాలను ఆపినట్లు తెలిపారు. వీరు గొలుసులతో ఉన్న గేదెల దగ్గరికి వెళ్లి కట్టర్‌తో కట్ చేసి గేదెలను అపహరించారు. ఒక్కొక్క గేద రూ.1.50లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఇటువంటివారిని ఎట్టి పరిస్థితుల్లో వదలకూడదని ప్రజలు ఆందోళన చేశారు. కోరిశపాడు ఎస్ఐ బి సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.



రాస్తారోకో చేస్తున్న గేదెల యజమానులు

బాధితులకు నిత్యవసరాలు పంపిణీ

ప్రజాశక్తి - కొల్లూరు

ఇటీవల వచ్చిన వరదలకు మండలంలోని గుంటూరు గూడెంలో నష్టపోయిన బాధితులకు విలేజి కన్స్‌ట్రక్షన్స్ ఆర్గనైజేషన్ సమస్థ 250 కుటుంబాలకు నిత్యవసర సరుకులు ఆపరేషనల్ డైరెక్టర్ ఫాదర్ వేళాంగిణి రాజు, హైకోర్టు సీనియర్ న్యాయవాది, హైకోర్టు మాజీ ప్రభుత్వం న్యాయవాది తాడిపర్తి బాలస్వామి చేతులు మీదగా 10 కేజీలు బియ్యం, ఒక కేజీ కందిపప్పు, కేజీ వంటనూనె, రెండు పచ్చళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫాదర్ వేలంగి రాజు మాట్లాడుతూ వరద కారణంగా నిరాశ్రయులవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికీ పలు గ్రామాల్లో సహాయక కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. న్యాయవాది బాలస్వామి మాట్లాడుతూ వరద వల్ల నష్టపోయిన కుటుంబాలకు ధైర్యం కల్పించడం సామాజిక బాధ్యతగా భావించి సహాయం చేస్తున్నామని తెలిపారు. సంస్థ రేపల్లె సర్కిల్ కోఆర్డినేటర్ కె దేవకి పాల్గొన్నారు.



కొల్లూరు వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ



స్వచ్ఛతహీ సేవ సదస్సులో రవిశంకర్

స్వచ్ఛతహీ సేవ సదస్సు

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థులు అందరు స్వచ్ఛత, నైపుణ్యాభివృద్ధి గురించి అవగాహన కలిగి వుండాలని జాతీయ కార్మిక విద్యా, అభివృద్ధి సంస్థ విజయవాడ ప్రాంతీయ సంచాలకులు ఆర్ రవిశంకర్ అన్నారు. స్థానిక కస్తూరిభా గాంధీ జూనియర్ కళాశాల్లో మంగళవారం జరిగిన స్వచ్ఛత హి సేవ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థినులంతా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని చెప్పారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణ హితంగా జీవనాన్ని కొనసాగించాలని తెలిపారు. స్వచ్ఛతాహి సేవ 2024 అవగాహనలో భాగంగా ప్రతిరోజు కొన్ని వినూత్న కార్యక్రమాలను తమ శాఖ చేస్తున్నదని చెప్పారు. అందులో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఇంటిగ్రేటెడ్ పీపుల్స్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు ఎస్‌డి మతీన్, ప్రిన్సిపాల్ పివి సుజాత, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ల నూతన చైర్మన్లకు అభినందనలు

ప్రజాశక్తి - వేమూరు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రభుత్వం కార్పొరేషన్ చైర్మన్ల పదవులను నియమించడం అభినందనీయమని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన కార్యదర్శి సోమరౌతు అనురాధ పేర్కొన్నారు. ఆమె విలేకరులతో మంగళవారం మాట్లాడారు. ఏపీ టౌన్షిప్ మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా వేములపాటి అజయ్ కుమార్, మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా తమ్మిరెడ్డి శివశంకర్, పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మన్ గా తోట మోహన్ సుధీర్ నియమితులయ్యారని పేర్కొన్నారు.



పనులను పర్యవేక్షిస్తున్న ఎస్ఐ శివరామయ్య

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - మద్దిపాడు


రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ శివరామయ్య తెలిపారు. వెల్లంపల్లి, దొడ్డవరం గ్రామాలకు వెళ్లే దారిలో మూల మలుపులు వద్ద ఉన్న చిల్ల చెట్లను మంగళవారం తొలగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహన దారులు మూల మలుపులు వద్దకు వచ్చేసరికి రోడ్లకు ఇరువైపులా చిల్లచెట్లు ఉండడంతో ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రమాదాలు నివారించేందుకు చట్లను తొలగిస్తున్నట్లు తెలిపారు. వాహన దారులు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. బైకుపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని చెప్పారు. కారులో సీటు బెల్టు పెట్టుకోవాలని చెప్పారు. వాహనానికి సంబంధించిన అన్నీ పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వదన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు 'ఇన్సూరెన్స్'

- ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్
- మెగా మెడికల్ క్యాంపు
- కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుంది : కలెక్టర్

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ప్రజల కోసం కష్టపడి పనిచేసే పారిశుధ్య కార్మికులందరికీ ఇన్సూరెన్స్ సదుపాయాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ హామీఇచ్చారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఆస్టర్ రమేష్ హాస్పటల్ సహకారంతో ఒంగోలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల కోసం మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయాతో కలిసి ఎమ్మెల్యే జనార్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు కమిషనర్ కె. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. సభలో ఎమ్మెల్యే జనార్ధన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలను ఆరోగ్యంగా ఉంచేందుకు పాటుపడుతున్న పారిశుధ్య కార్మికులను ఆరోగ్యంగా ఉంచేందుకు అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులకు ఈపాటికే హెల్త్ కార్డులు ఇచ్చినట్లు తెలిపారు. కష్టపడి పనిచేసే కార్మికులందరికీ ఇన్సూరెన్స్ సదుపాయాన్ని కల్పిస్తామని చెప్పారు. కార్పొరేషన్‌లో సుమారు 900 మంది పారిశుధ్య కార్మికులు ఉన్నారని, వీరంతా బాధ్యతతో పనిచేసి ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్నీ ప్రాంతాల్లో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం మహాత్మగాంధీ జయంతిరోజైన అక్టోబర్2న స్వచ్ఛ భారత్ దివాస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా 15రోజులు ముందుగా సెప్టెంబర్ 17నుంచి అక్టోబర్2 వరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047ను ముందుకు తీసుకొచ్చిందన్నారు. దీనిలో అందరిని భాగస్వాములను చేసేందుకు ప్రజల అభిప్రాయాలను సేకరిస్తూ కరపత్రాలలో ఒక క్యూఆర్ కోడ్‌ను పంపినట్లు తెలిపారు. ఆక్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ప్రభుత్వం నిర్దేశించిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి స్వర్ణాంధ్ర 2047లో ప్రజలంతా భాగస్వాములు కాలని కోరారు. నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు వారి ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ప్రజల ఆరోగ్యం కోసం పనిచేస్తున్నారని చెప్పారు. కార్మికులకు మౌలిక వసతులు కల్పించేందుకు కార్పొరేషన్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సురేష్, ఆస్టర్ రమేష్ హాస్పటల్స్ సిఇఒ డాక్టర్ నితిన్, కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, కార్పొరేటర్లు దాచర్ల రమణయ్య, మలగా రమేష్, కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ మనోహర్‌రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ ఎన్. పిచ్చయ్య, ఇన్‌స్పెక్టర్ షేక్ బాబ్జీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఒంగోలు అభివృద్ధికి పాటుపడాలి

ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

కార్పొరేటర్లంతా ఒంగోలు నగర అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సూచించారు. కార్పొరేషన్ కార్యాలయం లోని మేయర్ ఛాంబర్‌లో టిడిపి కూటమి కార్పొరేటర్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ కార్పొరేషన్‌లోని అన్నీ సెక్షన్‌లలో అధికారుల మార్పులు, చేర్పులు జరుగుతున్నాయన్నారు. సెక్షన్‌హెడ్‌లుగా కొత్త అధికారుల నియామకం ఈపాటికే పూర్తి అయ్యిందన్నారు. కొత్తవారంతా ఈవారం లోనే బాధ్యతలు తీసుకుంటారని చెప్పారు. కార్పొరేషన్‌లో ఉద్యోగుల సీట్ల మార్పు కూడా చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేకించి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, ఆసెక్షన్‌లో ఆర్‌ఐల సీట్ల మార్పు చేయాలని మేయర్‌కు సూచించారు. సచివాలయాల సిబ్బందిని కూడా మార్పులు చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే చెప్పారు. కొత్త సిబ్బంది, ఉద్యోగులతో ఒంగోలు నగరాన్ని కొత్తగా మార్పు చేసి చూపించే దిశగా పాలన ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఒంగోలు కార్పొరేషన్ కొత్త బిల్డింగ్ నిర్మాణ ప్రతిపాదనలకు సంబంధించిన స్కెచ్‌ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిశీలించారు.

'సార్వత్రిక విద్యాపీఠం' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-దర్శి

అందరూ చదువుకోవాలి కార్యక్రమంలో భాగంగా సమాజంలో బడికి దూరంగా ఉన్నవారు మరియు బడి మధ్యలో మానివేసిన వారిని దూర విద్యలో చేర్పించాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆర్డినేటర్ ఎం.నరసింహారావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం కోర్డినేటర్ల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ దూర విద్య ద్వారా ప్రాథమిక విద్య మరియు ఇంటర్ విద్యను పూర్తిచేసే విధంగా చూడాలన్నారు. అనంతరం సార్వత్రిక విద్యాపీఠం అడ్మిషన్స్ పక్రియకు సంబంధించిన పోస్టరను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పరీక్షల విభాగ అసిస్టెంట్ కమిషనర్ శివకుమార్, దర్శి మండల ఎంఇఒ రఘురామయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బారావు, ప్రధానోపాధ్యాయుడు కాలేషావలి, జిల్లా సర్వత్రిక విద్యాపీఠం ప్రతినిధి ఆంజనేయులు, నాగరాజు, స్టడీ సెంటర్స్‌కోర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల అభివృద్ధికి చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్ల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా దీర్ఘకాలంగా నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కమిషనర్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన, అభివద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించేందుకు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నా క్యాంటీన్‌ను అందు బాటులోకి తీసుకువచ్చి రోజుకి 400 మందికి భోజన వసతి కల్పించినట్లు తెలిపారు. పట్టణంలో రూ. 68 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. విజయవాడ, రేపల్లె వరద ముంపుకు గురైన ప్రాంతాలకు బాపట్ల మున్సిపాలిటీ తరుపున ఆహార పొట్లాలు, మంచినీరు అందజేసినట్లు తెలిపారు. బాపట్లకు మరో తాగునీటి ట్యాంక్ నిర్మాణం కోసం కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. దోమల నివారణ కోసం కొత్తగా 10 ఫాగింగ్ యంత్రాలు కొనుగోలు చేసినట్లు తెలిపారు. బాపట్ల మార్కెట్ యార్డు ఎదురుగా పభుత్వ స్థలంలో పార్కును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. త్వరలోనే రైతు బజార్ అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. వీధులలో తిరుగుతున్న ఆవులను శ్రీశైలం గోశాలకు తరలించనున్నట్లు తెలిపారు. కోతులను పటించి కోటప్పకొండ, శ్రీశైలం అటవీ ప్రాంతంలో వదిలిపెట్టనున్నట్లు తెలిపారు. కుక్కల బెడద అధికంగా ఉన్నందున కుక్కలకు యాంటీ బర్త్ కంట్రోల్ వాక్సినేషన్ చేపట్టనున్నట్లు తెలిపారు. పందులను పట్టణానికి దూరంగా తరలించాలని యజమానులకు నోటీసులు ఇచ్చినట్లు కమిషణర్ తెలిపారు.


మాట్లాడుతున్న నిర్మల్ కుమార్

పంట నష్టం పరిహార జాబితా సిద్ధం చేయాలి

జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లాలో ఎరువుల కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. కలెక్టరేట్‌లో వ్యవసాయ శాఖ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు తప్పనిసరిగా ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలన్నారు. ఎరువులు అధిక ధరలకు విక్రయించే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు పంట నష్ట పరిహారం అందించడానికి అర్హుల జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. పంట నమోదు ప్రక్రియ ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు. పంట నమోదు చేసిన ప్రతి రైతుకి తప్పనిసరిగా ఇకెవైసి చేయాలని ఆదేశించారు. కౌలు రైతులకు కూడా రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వై. రామకష్ణ, మండల వ్యవసాయ అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జేసీ ప్రఖర్ జైన్

29వ డివిజన్‌లో 'ఇది మంచి ప్రభుత్వం'

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

టిడిపి జాతీయ అధ్యక్షులు, సిఎం నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ఆదేశానుసారం ఎన్‌డిఎ కూటమి ప్రవేశపెట్టిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని 29 వ డివిజన్‌లో మంగళవారం నిర్వహించారు. 29వ డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర-వరలక్ష్మి, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పరిపాలన 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా డివిజన్‌లో ఇంటింటికి వెళ్లి ప్రజలకు కరపత్రాలు, స్టిక్కర్లు అందజేశారు. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు. పేదల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు పథకాలను సద్వినియోగం చేసకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

చంద్రబాబు చెప్పారు ..గోరంట్ల చేశాడు

ఇద్దరికి ఉచిత విద్యనందిస్తున్న గోరంట్ల రవికుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

అధైర్య పడొద్దు మీ ఇద్దరి బిడ్డల భవిష్యత్తుకు ప్రభుత్వం అండగా ఉంటుంది. శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ ఇద్దరి బిడ్డల చదువు బాధ్యతను తీసుకుంటాడంటూ నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడులో నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చాడు. మాట ఇచ్చినదే తడవుగా నిరుపేద తల్లిదండ్రులు ఖాజావలి, బీబీ సార తమ ఇద్దరు పిల్లలలో ఒకరైన పఠాన్ రజియాను ఒంగోలు శ్రీ హర్షిణి జూనియర్ కళాశాలలో మంగళవారం ఇంటర్మీడియట్ చేర్పించారు. శ్రీ హర్షిణి కళాశాల యాజమాన్యం ఇంటర్మీడియట్ రెండేళ్లు హాస్టల్‌తో కూడిన విద్యను పూర్తి ఉచితంగా అందిస్తున్నట్లు రజియా తల్లిదండ్రులు తెలిపారు. మరో బాబును మార్టూరులోని శ్రీహర్షిణి స్కూలులో పదో తరగతికి చేర్పించబోతున్నామని, బాబుకు కూడా పూర్తి ఉచితంగా విద్యను అందిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, శ్రీ హర్షిణి విద్యా సంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.


పఠాన్ రజియాకు అడ్మిషన్ ఇస్తున్న రవికుమార్